batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

14 అక్టోబర్ 2026
బుధవారం

## కేంద్ర మంత్రి మురుగన్ రాజీనామా



కేంద్ర సమాచార, ప్రసార,. పార్లమెంటరీ వ్యవహారాల. సహాయ మంత్రి ఎల్. మురుగన్ రాజీనామా చేశారు. రాజ్య సభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేశారు. తాను అట్టడుగు స్థాయి నుంచి తమిళనాడులో పార్టీ పటిష్టం కోసం పని చెయ్యాలని రాజీనామా చేశానని చెప్పారు. రాజ్య సభ సభ్యత్వానికి ఆయనకు 2030 వరకు గడువు ఉంది. ఇదివరకు ఇద్దరు కేంద్రమంత్రులు రాజీనామా చేశారు. మంత్రి మురుగన్ ది మూడో రాజీనామా. మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో వరుసగా రాజీనామాల రాజకీయం జరుగుతోందని పరిశీలకులు భావిస్తున్నారు.

– వెబ్ డెస్క్, బతుకమ్మ

## భూమి అటవీ శాఖది . . .

# పట్టాలు రెవెన్యూ శాఖ ఇచ్చినవి..!

- ఫారెస్టు నోటీసులకు 134 మంది స్పందన
- శివారు కాలనీలో అటవీ భూముల కబ్జాపై 183 మందికి నోటీసులు ముగిసిన అటవీ శాఖ ఇచ్చిన గడువు
- జిల్లా అధికార యంత్రంగంతో భేటీ పై ఉత్కంఠ

నిజామాబాద్ నగర శివారులోని 10, 11, 12 డివిజన్ లలో విస్తరించిన అటవీ శాఖ భూముల కబ్జా వ్యవహారం కొలిక్కి వస్తుంది. అటవీ శాఖకు చెందిన సర్వే నంబర్ 1809లో ఆక్రమించిన ఇళ్ళు కట్టుకున్న వారు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేసిన విషయం తెల్సిందే. ఈ నెల మొదటి వారంలో అటవీ శాఖ దొడ్డికొమురయ్య కాలనీ, విష్ణునగర్, అసద్ బాబానగర్, పెయింటర్ కాలనీలలో 1809 సర్వే నంబర్ లోని 8 ఎకరాల 24 గుంటల అటవీ భూముల్లో ఇళ్ళు నిర్మించుకున్న వారికి తాఖీదులు జారీ చేసిన విషయం తెల్సిందే. అందుకు గడువు విధించగా దాదాపు 134 మంది తమకు పట్టాలు ఉన్నాయని అటవీ శాఖకు తమ వద్ద ఉన్న పత్రాలను సమర్పించారు.ఇటీవల అటవీ శాఖ పేదల ఇళ్ళకు నోటీసులు జారీ చేయడంపై ప్రజా సంఘాలు ఆందోళన నిర్వహించిన విషయం తెల్సిందే.జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద, అటవీ శాఖ జిల్లా అధికారి కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించి పేదల ఇళ్లను కూల్చవద్దని నిరసన తెలిపారు. అయితే నిజామాబాద్ పర్యటనకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ ఈ విషయంలో పేదల తరపున స్పందించి జిల్లా డీఎఫ్ వోకు ఫోన్ చేసి పండుగ తర్వాత జిల్లా అధికార యంత్రాంగంతో

– నిజామాబాద్, బతుకమ్మ





2 లో



### 45 రోజుల పాటు

## ఆర్‌యూబి వన్ సైడ్ మూసివేత

రైల్వే డబుల్ ట్రాక్ పనుల కారణంగా అవుట్ ఆర్ యూబి బంద్

వాహనాల దారి మళ్లింపునకు ఆదేశాలు



2 లో

నిజామాబాద్ నగర లోని కంటేశ్వర్ రైల్వే అండర్ బ్రిడ్జీ దక్షిణ మధ్య రైల్వే డబుల్ ట్రాక్ వర్క్ చేపట్టడం మొదలు పెడుతున్నందున ఈనెల 16 నుంచి సుమారుగా (45) రోజుల వరకు వాహనాలు బయటకు వెళ్లడానికి ఉన్న ఆర్ యూబి వన్ సైడ్ మూసి వేస్తున్నట్టు పోలిస్ కమీషనర్ సాయి చైతన్య తెలిపారు. ఎన్టీఆర్ చౌరస్తా వైపు నుంచి జెడ్పి చౌరస్తా, కంటేశ్వర్ బైపాస్ వెళ్లే దారిలో ఒకవైపు గల రైల్వే అండర్పాస్ విస్తారణ పనులను కావున వాహనదారులు నిజామాబాద్ నగరం లోపలికి వచ్చే వాహనాలు ఆర్మూర్, నిర్మల్, అదిలాబాద్, కరీంనగర్, కామారెడ్డి, హైదరాబాద్ వచ్చే వాహనాలు నేరుగా పాత దారి వెంబటే అనగా, కంఠేశ్వర్ బైపాస్, మీసేవ కంటేశ్వర్, ఒకవైపు పని పూర్తి అయిన రైల్వే అండర్ పాస్ గుండా ప్రయాణిస్తూ ఎన్టీఆర్ చౌరస్తా చేరుకొని అక్కడి నుండి కుడి చేతి వైపు తిరిగి రైల్వే స్టేషన్ ముందర నుంచి బస్టాండ్ చేరుకోవాలి అని తెలిపారు.

– నిజామాబాద్ క్రైం, బతుకమ్మ



2 లో

### వానాకాలం సీజన్‌లో

# భారీ పంట నష్టం..

### రూ.20 వేల కోట్లు నష్టమన్నఅగ్రీ యూనివర్సిటీ

ఈ వానాకాలం సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా రూ.20 వేల కోట్ల వరకు పంటనష్టం జరిగినట్లు అంచనా వేసిందిజయశంకర్‌అగ్రికల్చర్ యూనివర్సిటీ . ఎల్ నినో కారణంగా వర్షాబావ పరిస్థితుల కారణంగా రైతన్నకుగడ్డు కాలం ఏర్పడింది. సాగు విస్తీర్ణం గతంతోపోలిస్తే 25 నుంచి 30 శాతం వరకు తగ్గినట్టుయూనివర్సిటీ వెల్లడించింది.. వర్షాభావం, తెగుళ్ళ దాడి, వాతావరణమార్పులే ప్రధాన కారణంగా తెలుస్తోంది.

– హైదరబాద్, బతుకమ్మ



2 లో

### ఏటీఎం చోరీ ఘటనలో

## నలుగురు హోంగార్డుల సస్పెన్షన్

ఏఎస్సై, ఏఆర్పీసీలకు ఛార్జిమెమోలు

గాంధారి మండల కేంద్రంలోని ఎస్బీఐ ఏటీఎంలో చోరీ ఘటన కేసులో నలుగురు హోంగార్డులను సస్పెన్షన్ చేయగా, ఏఎస్సై, ఏఆర్పీసీలకు ఛార్జిమెమోలు జారీ చేస్తూ ఎస్పీ రాజేష్ చంద్ర ఉత్తర్వులు జారీ చేశారు.

– గాంధారీ, బతుకమ్మ

# భూమి అటవీ శాఖది . . . పట్టాలు రెవెన్యూ శాఖ ఇచ్చినవి

రసంయుక్త సమావేశం నిర్వహించే వరకు కబ్జాల విషయంలో ముందుకు వెళ్లొద్దని సూచన చేశారు. దాంతో పేదలు ఊపిరి పీల్చుకున్నారు. దసరా పండుగ తర్వాత సమావేశం ఎప్పుడో అనేది చర్చల మొదలైంది. నిజామాబాద్ నార్త్ రేంజ్ ఫారెస్టు అధికారులు 183 మందికి నోటీసులు ఇవ్వగా 134 మంది తమ వద్ద రెవెన్యూ శాఖ జారీ చేసిన పట్టాలున్నాయని ఎఫ్ ఆర్ వో కార్యాలయంలో అందజేసినట్లు తెలిసింది. అధికారులు ఇచ్చిన గడువు ముగియడంతో జిల్లా అధికార యంత్రాంగంతో అటవీ శాఖ సంయుక్త సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని చర్చ జరుగుతుంది. అటవీ శాఖ నోటీసులు జారీ చేయగా పేదలు తమకు రెవెన్యూ శాఖ ఇచ్చిన పట్టాలను సూచించడం కొత్త చర్చకు దారితీసింది. అటవీ శాఖ భూములను ప్రజాప్రయోజనాల కోసం కేటాయిస్తారు కానీ ఎన్నడు వ్యక్తిగతం కేటాయించిన దాఖలాలు లేవు. అయితే అటవీ శాఖ నోటీసులకు స్పందించి సమర్పించిన 134 మంది పట్టాలకు సంబంధించిన భూమి రెవెన్యూ నంబర్ లోనిదని దానికి అటవీ శాఖ సంబంధించిన 1809కు సంబంధం లేదని అటవీ అధికారులు తేల్చి చెబుతున్నారు. దానితో అటవీ భూముల్లో ఉన్న ఇళ్ళను తొలగిస్తారా అనే ఆందోళన పేదల్లో వ్యక్తమౌతుంది. నిజామాబాద్ నగర శివారులో రెవెన్యూ, ప్రభుత్వ భూములకు 10, 11, 12,13 డివిజన్ లలో ఎక్కువగా ఉ న్నాయి. ఈ నేపథ్యంలోనే 2004 నుంచి పేదలకు పట్టాల జారీ జరుగుతుంది. ఒకప్పుడు పేదల కోసం ఇచ్చిన నివేశ స్థలాల దస్తావేజులను కొందరు చెరబట్టి అక్రమంగా అమ్ముకున్నారనే వాదనలున్నాయి. చాలా మందికి ప్రభుత్వం ఇచ్చిన భూమి పట్టాల కంటే ఇతరుల పేర్ల మీద పట్టాలే ఉండడం గమనార్హం. సంబంధిత భూ యజమానికి, పట్టాలకు సంబంధం లేదనే విషయం చాలాసార్లు స్పష్టమైంది. పేదల వద్ద వేల రూపాయలు దండుకున్న భూ మాఫియా అక్కడికి ఎవరు రారని, మేము చూసుకుంటామని, అటవీ భూముల్లో ఇళ్ళను కట్టుకునే విధంగా ప్రోత్సహించారన్న ఆరోపణలున్నాయి. ప్రస్తుతం అటవీ శాఖ 8.24 ఎకరాల్లో కబ్జాలకు గురైన స్థలంలో ఉన్న ఇళ్ళను కూడా అదే కోవాలోదని చెప్పవచ్చు. రెవెన్యూ శాఖ ఇచ్చిన పట్టాలను అటవీ శాఖాధికారులకు ఇవ్వడంతో వారు దానిపై మేము స్పందించలేమని చెబుతున్నారు. అటవీ శాఖ భూముల విషయంలో కఠినంగా ఉంటుందని, ఈ విసయంలో ప్రభుత్వమే స్పందించాల్సిన పరిస్థితి ఉందని చెబుతున్నారు. మధ్యేమార్గంగా అటవీ శాఖ భూముల్లో ఇళ్ళు కట్టుకున్న పేదలను రెవెన్యూ శాఖకు చెందిన స్థలంలో ఇళ్ళు కేటాయిస్తేనే న్యాయం జరిగే పరిస్థితి నెలకొంది.

# నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

### డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని, తక్షణమే ఉద్యోగాల భర్తీకై నోటిఫికెషన్స్ వేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిజామాబాద్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు నిరుద్యోగులందరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, జాబ్ క్యాలెండర్ ప్రకటించి నోటిఫికేషన్లు వేసి ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ఎన్నికల మేనిఫెస్టోలో యూత్ డిక్లరేషన్ ని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోయిన ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ తో పాటు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. సమగ్రమైన వివరాలతో జాబ్ క్యాలెండర్ను ప్రకటించి ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వేయాలన్నారు. అదేవిధంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే అంతవరకు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 4 వేల రూపాయలు ఇవ్వాలని, స్వయం ఉపాధి రుణాలపై రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించి లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం లేదన్నారు. దరఖాస్తులకే పరిమితం కాకుండా అర్హులైన నిరుద్యోగ యువత అందరికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా స్వయం ఉపాధి రుణాలు అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖల్లోనే సుమారు పది లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో 60 లక్షల పైగా ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని భర్తీ చేయాలని? నిరుద్యోగ యువతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చంద్రకాంత్, సర్దార్, ఆజమ్, రాజు, రవీందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# 45 రోజుల పాటు ఆర్ యూబి వన్ సైడ్ మూసివేత

నిజామాబాద్ నగరం నుంచి ఆర్మూర్, కరీంనగర్, అదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు దేవీ రోడ్డు రైల్వే ఫ్లై ఓవర్ ని ఉపయోగించి దుబ్బ శివాజీ స్టాచ్యూ,దుబ్బ రోడ్ లో ప్రయాణిస్తూ దుబ్బా చౌరస్తా ( శ్రీ మహాలక్ష్మి టెంపుల్ ) వద్ద ఎడమ చేతి వైపు మలిపి ఖానాపూర్ చౌరస్తా చేరుకోవాలన్నారు. అలాగే మహాలక్ష్మి టెంపుల్ దుబ్బ చౌరస్తా నుండి నేరుగా కూడా జిజి కాలేజ్ వద్ద యుటర్న్ దాకా వెళ్లి బైపాస్ నుండి కంటేశ్వర్ చౌరస్తా చేరుకోవాలన్నారు. హైదరాబాద్, కామారెడ్డి వెళ్లే వాహనదారులు ఎన్టీఆర్ చౌరస్తా,కోర్ట్ చౌరస్తా, పులాంగ్ చౌరస్తా నుంచి మాధవ నగర్ రైల్వే గేట్ దాటుతూ మాధవ నగర్ బైపాస్ నుండి హైదరాబాద్ రోడ్డు చేరుకోవాలన్నారు. బోధన్, బాన్సువాడ, వర్ని వెళ్లే వాహనాలు యథావిధిగా పాత మార్గమునే అనుసరించి ప్రయాణం సాగించాలి. కావున నిజామాబాద్ నగర ప్రజలకు ఈ రైల్వే అండర్పాస్ పని సుమారుగా (45) రోజులు జరిగే అవకాశం ఉన్నందునపై తెలిపిన దారులను ఉపయోగించుకొని పట్టణంలోనికి రావడం, నగరం నుంచి బయటకు పోవడం కొనసాగించాలని సీపీ సూచించారు.

# ఏటీఎం చోరీ ఘటనలో నలుగురు హోంగార్డుల సస్పెన్షన్

ఆదివారం అర్ధరాత్రి గాంధారి మండల కేంద్రం లో ఎస్ బి ఐ బ్యాంకు ఏటీఎం లో చోరీ ఘటనలో జిల్లా ఎస్పీ సీరియస్ అయ్యారు. ఈ కేసులో విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న కారణంతో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకున్నారు. నలుగురు హోంగార్డులను సస్పెండ్ చేయడంతో పాటు, సదాశివనగర్ పోలీస్ స్టేషన్కు చెందిన ఏఎస్సై, ఏఆర్సీసీలకు ఛార్జిమెమోలు జారీ చేశారు. ఏటీఎం చోరీకి పాల్పడిన దొంగలు ఎక్కడి నుంచి వచ్చారు.. చోరీ తర్వాత ఎక్కడికి వెళ్లారనే దానిపై ప్రత్యేక బృందాలు విచారణ జరుపుతున్నాయి. రూ. 25 లక్షల వరకు చోరీ జరిగినట్లు భావిస్తుండడంతో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వీలైనంత త్వరగా నిందితులను పట్టుకోవడానికి అధికారులను అదేశించారు. ఇప్పటికే సీసీ కెమెరాల ఆధారంగా ప్రాథమికంగా ఒక నిర్ధారణకు వచ్చిన పోలీసులు ఆ దిశగా విచారణను ముమ్మరం చేస్తున్నారు. రాత్రి పూట పెట్రోలింగ్ చేస్తూ ఆపరేషన్ కవచ్ విధుల్లో ఉండి కూడా ముగ్గురు దొంగలు స్కార్పియో వాహనంలో పోలీసుల కళ్లుగప్పి నిమిషాల వ్యవధిలో భారీ చోరీకి పాల్పడడం కామారెడ్డి జిల్లాలో హాట్ టాపిక్ అయింది.

# దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమం..

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రుద్రూర్ గ్రామంలో దుర్గాదేవి మండపం వద్ద అమ్మవారికి అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. మూడవరోజు మంగళవారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా రుద్రూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివిన (1993-1994) 10వ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పద్మ సాయినాథ్, కంచర్ల గగన్,చిలుక





నర్సింలు, పార్వతి శేఖర్, కోటగిరి మురళీ, వంజరి బాలాజీ, గుర్ల గోపి, ఎంబరి ఉమారాణి, బండారు కవిత, మంత్రి లక్ష్మణ్, గొల్ల శ్రీనివాస్, గాండ్ల శ్రీనివాస్, దుర్గామాత మాలధారణ స్వాములు, దుర్గామాత కమిటీ నిర్వాహకులు, సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం సీజన్‌లో భారీ పంట నష్టం..

రాష్ట్రంలో కరువు పరిస్థితుల పై రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి నివేదిక ఇచ్చిన ఎలాంటి స్పందన లభించలేదు. ఈ నెల 12న ఎల్నినో పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగాల్సిన కేబినెట్ మీటింగ్వాయిదా పడింది. మంత్రులు, ప్రజాప్రతినిధులు మాత్రం యాసంగి సీజన్ లో రెండో పంటవరి వేయవద్దని రైతులు కోరుతున్నారు. వానాకాలం సీజన్ లో రైతులను ఆదుకోవాలని రైతుసంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి..

# శ్రీ గీతా కాన్వెంట్‌లో ఖో--ఖో శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం...



నందిపేట్ బతుకమ్మ. రాష్ట్రస్థాయి పోటీలకు సిద్ధమైన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జూనియర్ బాలికల జట్టు నందిపేట మండల కేంద్రంలోని శ్రీ గీతా కాన్వెంట్ హై స్కూల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జూనియర్ బాలికల ఖో--ఖో జట్టుకు నిర్వహించిన పది రోజుల శిక్షణ శిబిరం మంగళవారం ముగిసింది. ఈ నెల 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఈ శిబిరం కొనసాగింది.

సెప్టెంబర్ 28న కామారెడ్డిలో నిర్వహించిన జిల్లా జట్టు ఎంపికల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 30 మంది క్రీడాకారిణులు శిబిరంలో పాల్గొన్నారు. పీడీ మీసాల సుజాత, పీఈటీలు ఆస్మా బేగం, ఎస్. గంగారెడ్డి, జి. ముత్యం ఆధ్వర్యంలో క్రీడాకారిణులకు ప్రత్యేక శిక్షణ అందించారు. రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల ఖో--ఖో పోటీలు ఈ నెల 15, 16, 17 తేదీల్లో హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో జరగనున్నాయి. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పది రోజులపాటు శిక్షణ పొందిన క్రీడాకారిణులకు భోజన సదుపాయంతోపాటు క్రీడా దుస్తులను శ్రీ గీతా కాన్వెంట్ హై స్కూల్ యాజమాన్యం అందజేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ ఎర్రం లింగం మాట్లాడుతూ, క్రీడాకారిణులు రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో నందిపేటలో ఎలాంటి ఖో--ఖో పోటీలు నిర్వహించినా తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఖో--ఖో అసోసియేషన్ కార్యదర్శి ఎం.డి. అతీకుల్లా, పీడీ మీసాల సుజాత, ఎన్ మధుసూదన్ రెడ్డి, ఎస్ గంగారెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ కానూరి గంగా సాగర్, అశోక్, లింగం, నరేష్ రెడ్డి, ఆస్మా బేగం తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాల పనులను నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలి

### కందకుర్తి, యంచ పుష్కర ఘాట్ల వద్ద పనులను పరిశీలించిన కలెక్టర్





నవీపేట్, బతుకమ్మ : గోదావరి పుష్కరాల పనులను నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు,?సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే ఏడాది జూన్, జూలై మాసాలలో జరిగే గోదావరి పుష్కరాల సందర్భంగా పుణ్య స్నానాల కోసం పుష్కర క్షేత్రాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున??నిర్ణీత కాల వ్యవధిలో అన్ని పనులు పూర్తయ్యేలా చూడాలని, నాణ్యతతో పనులు జరిగేలా క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేయాలని అన్నారు. గోదావరి, మంజీర, హరిద్ర నదుల కలయికతో త్రివేణి సంగమ ప్రాంతంగా భాసిల్లుతున్న రెంజల్ మండలం కందకుర్తి వద్ద గల పుష్కర ఘాట్ తో పాటు, నవీపేట మండలం యంచ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న పుష్కర ఘాట్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం అదనపు కలెక్టర్ భుజంగరావుతో కలిసి సందర్శించారు. కందకుర్తి వద్ద దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పుష్కర ఘాట్ నిర్మాణం, ఆలయ అభివృద్ధి పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అయితే గోదావరిలో నీటి ప్రవాహం కారణంగా ఇరిగేషన్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనుల విషయంలో కొంత జాప్యం జరుగుతోందని సంబంధిత అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నీటి ప్రవాహం తగ్గిన వెంటనే పనులను వేగవంతంగా చేపట్టి,మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల ప్రగతిని వారానికి కనీసం రెండు పర్యాయాలు పర్యవేక్షణ చేయాలని ఆర్డీఓ, తహసీల్దార్లకు సూచించారు. అప్రోచ్ రోడ్లు,కల్వర్టుల ఏర్పాటు వంటి పనులను ఏకకాలంలో సమాంతరంగా చేపట్టేలా చూడాలన్నారు. అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన పనులు కొనసాగుతున్న దృష్ట్యా, పుష్కర ఘాట్ల వద్ద పోలీస్ పెట్రోలింగ్ తో పాటు గ్రామ పాలన అధికారులు, లష్కర్ లు నిరంతరం సందర్శిస్తూ నిఘా ఉంచాలన్నారు. పనులను చేపట్టే విషయంలో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తేవాలన్నారు. యంచ వద్ద చేపట్టనున్న పుష్కర ఘాట్, పార్కింగ్ ప్రదేశాలను కలెక్టర్ పరిశీలించారు. భక్తులకు రవాణా వసతి, పార్కింగ్, టాయిలెట్స్, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్,?వైద్య సేవలు, దుస్తులు మార్చుకునే గదులు  తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. పిండ ప్రదానం, కేశ ఖండనం నిర్వహించుకునేందుకు వీలుగా షెడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా, భద్రతతో కూడిన ఆధ్యాత్మిక వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు.కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీఓ విజయ కుమారి,తహసీల్దార్లు శ్రవణ్,వెంకట రమణ,దేవాదాయ, పంచాయతీరాజ్, నీటి పారుదల తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా ముందుకు....

### పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు. నగరంలోని 50, 7,20వ డివిజన్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన కార్పొరేషన్ కౌన్సిల్ లో ప్రతి డివిజన్ కు 20 లక్షల నిధులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో అన్ని డివిజన్లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం జరుగుతుందన్నారు. అర్బన్ చాలెంజ్ ఫండ్ కోసం కూడా ఇప్పటికి అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానన్నారు. తొందర్లోనే డీపీఆర్ సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే డివిజన్కు కోటి రూపాయల పనులు కూడా కొన్ని డివిజన్లో ప్రారంభమయ్యాయని, మరికొన్ని ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. అమృత్ 2 పథకం కింద నగరంలో యూజీడీ పనులు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. అయితే పనుల్లో వేగం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని??ఇటీవల అధికారులతో సమీక్ష నిర్వహించి సూచించడం జరిగిందన్నారు. ప్రధానంగా నగరంలో నూతనంగా 9 వాటర్ ట్యాంకుల నిర్మాణం జరుగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నీటి ఎద్దడి లేకుండా పక్కా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. అలాగే ఇందూరులోనే ఘన చరిత్ర గల అతి పురాతనమైన ఖిల్లా రామాలయ అభివృద్ధిలో భాగంగా రోప్ వే కూడా రాబోతుందన్నారు. ఇటీవల ఇందుకు సంబంధించిన అధికారులు??కంపెనీ ప్రతినిధులు సందర్శించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మేయర్ కూరగాయల ఉమారాణి, 50వ డివిజన్ కార్పొరేటర్ జగదీష్ కులకర్ణి, 7వ డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్, 20వ డివిజన కార్పొరేటర్ న్యాలం సునీత, 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాధవ నగరం ఆర్ఓబి పనులు వెంటనే పూర్తి చేయాలి

### నిజామాబాద్ నగర అభివృద్ధి కమిటీ నాయకులు



డిచ్ పల్లి, బతుకమ్మ : నిజామాబాద్ నగరానికి సంబంధించి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ నగర అభివృద్ధి కమిటీ మంగళవారం మాధవ నగరం రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన కూడా కాంట్రాక్టర్ పనులు పూర్తి స్థాయిలో ప్రారంభించ లేదనీ, పనులు నత్తనడకే నడుస్తున్నాయని నగర అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షులు దీకొండ యాదగిరి అన్నారు. గంటల తరబడి వాహనదారులు రైల్వే గేటు వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని, 42, 50 రైళ్లు ఈ మార్గ మార్గాన వెళుతుంటా యని దీని మూలంగా ట్రాఫిక్ జామ్ అనేకమార్లు అవుతున్నా యి అని ఆయన అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభించి నాలుగు సంవత్సరాలు అయినా కనీసం సర్వీసు రోడ్డులు కూడా వేయని కారణంగా ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారని, రెండు సంవత్సరాల క్రితమే పూర్తి కావాల్సిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోక ఈ దుస్థితి వచ్చిందని??ప్రజలు అనేక ఇబ్బందులు పడు తున్నారనీ నగర అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి కే రామ్మోహన్ రావు అన్నారు. మల్లు స్వరాజ్యం ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ రవీంద్రనాథ్ సూరీ మాట్లాడుతూ కనీసం ఇప్పటికైనా జిల్లా ప్రజా ప్రతినిధులు స్పందించి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ఈ ఓవర్ బ్రిడ్జి  పూర్తి అయ్యేందుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో  సర్వేభూపతి రావు, రిటైర్డ్ ఉద్యో ఉద్యోగుల జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ వీ ఎల్  నారాయణ, లైన్స్ వీరేశం, టీచర్స్ యూనియన్ నాయకులు సత్యానందం, పెంటయ్య, రవీందర్ మల్లేష్ రెడ్డి, రాధా కిషన్, మధుసూదన్, బాలాజీ, ప్రసాద్ రావు, సాంబశివరావు, జగన్మోహన్, నాగేశ్వరరావు, తదితరులున్నారు.

అన్ని ఆస్పత్రు ల్లో ట్రీట్మెంట్ ధరలు

# బోర్డులపై ఇక పై డిస్ ప్లే చేయాలి.

రాష్టాలకు కేంద్రంసూచన




వెబ్ డెస్క్, బతుకమ్మ:అన్ని ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అందించే చికిత్స ధరలుప్రదర్శించేలా ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకుసూచించింది. ఈ మేరకు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల కు లేఖలు రాసింది. ప్రతిచికిత్సకు సంబంధించిన రేట్లు ఇంగ్లిష్ తో పాటు స్థానిక భాషలో ఆసుపత్రిలో నిబోర్డులపై ప్రదర్శించాలని పే ర్కొంది. ఈ నిబంధన అమలు బాధ్యత రాష్ట్రప్రభుత్వాలదే నాని స్పష్టం చేసింది. ఆస్పత్రి బిల్లుల విషయంలో తలెత్తిన వివాదాలు, ఫిర్యాదులను తగ్గించడమే ఈ నిర్ణయం ఉద్దేశమని కేంద్రంతెలిపింది.

## సింగరేణికార్మికులకు దసరా ధమాకా..

## లాభాల్లో 34 శాతం వాటాప్రకటించిన సింగరేణి



హైదరాబాద్, బతుకమ్మ:సింగరేణికార్మికులకు తెలంగాణ ప్రభుత్వం భారీ తీపి కబురు అందించింది. లాభాల్లో 34 శాతం వాటాప్రక టించడంతో ఒక్క కార్మికుడి కి ఏకంగా రూ. 1,53,912 అందనుంది. సింగరేణి పరిధిలోపనిచేస్తున్న కార్మికులకు దసరా కానుకగా  లాభాల వాటా లో  ఒక్క కార్మికుడి  కి రూ. 1,53,912 (లాభాల్లో 34%)చెల్లిం చనుంది.  కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 5,500బోనస్ ఇ వ్వాలని నిర్ణయించింది. ఈ ఏడాది సింగరేణి కి రూ. 1,754 కోట్ల నికర లాభంవచ్చింది. ఇటీవల సింగరేణి ఉద్యోగులకు రూ. 1,10,250 దసరా బోనస్ను ప్రకటించిన విషయంతెలిసిందే. కార్మికుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కడంతో సింగరేణి కుటుంబాల్లోపండుగ ఉత్సాహం నెలకొంది.

## గ్రామ ప్రజల దాడిలో బిజేపి మాజీ ఎమ్మెల్యే మృతి



వెబ్ డెస్క్, బతుకమ్మ: బీజేపీ పాలిత రాష్ట్రమైన రాజస్థాన్ లో దారుణం జరిగింది. ప్రజల్లో ఉన్న తీవ్ర నిరసన, వ్యతిరేక వైఖరిని పక్కన పెట్టినందుకు మాజీ ప్రజా ప్రతినిధి ప్రాణాలు పోగొట్టుకున్నాడు. అక్రమ మైనింగ్ కు అండగా ఉండటం కాకుండా మూతపడిన స్టోన్ క్రషర్ ను ప్రారంభించడానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే  వైఖరిపై రాజస్థాన్ రాష్ట్రంలోని భరత్ పూర్ జిల్లా భౌండా  గ్రామస్థులు  పెద్ద ఎత్తున ధర్నా చేశారు. భోండా గ్రామంలో అత్తర్ సింగ్ భదానా భార్య పేరిట ఒక స్టోన్ క్రషర్ ప్లాంట్, మైనింగ్ లీజు ఉంది. ఈ ప్లాంట్ కారణంగా పశువుల మేత భూములు ఆక్రమణకు గురవుతున్నాయని, అక్రమ మైనింగ్ జరు గుతోందని స్థానిక గ్రామస్థులు గత రెండేళ్లుగా నిరసనలు  . గత ఏడాది కాలంగా మూతపడిన ఈ క్రషర్ ప్లాంట్ను కోర్టు అనుమతితో తిరిగి ప్రారంభించేందుకు భదానా ఆదివారం సాయంత్రం అక్కడికి చేరుకు న్నారు. ఆ సమయంలో అక్కడ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న గ్రామస్థులను తొలగించే ప్రయత్నం చేయడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర ఘర్షణ చెలరేగింది అసమయంలో ప్రజల్లో ఆగ్రహావేశాలు పెల్లుబికి బిజేపి మాజీ ఎమ్మెల్యే అత్తార్ సింగ్ భదానా (68) పై ప్రజలు మూకుమ్మడిగా దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన మాజీ ఎమ్మెల్యే ను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. భదానా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు సుమారు 35నుండి 40మందిపై కేసు నమోదు చేశారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక పోలీస్ బృందాలను రంగంలోకి దించారు

# బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలి

**బతుకమ్మ వేడుకల ఫొటోలు, వీడియోలతో విస్తృత ప్రచారం కల్పించాలి**

**హరిత హోటళ్ల పూర్తికి పీపీపీ విధానంలో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించాలి**

**రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్**





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (పర్యాటక, సాంస్కృతిక శాఖ) వాణీ ప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు.
మంగళవారం హైదరాబాదు నుంచి సంబంధిత అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో బతుకమ్మ వేడుకల నిర్వహణతో పాటు పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల అమలు, నిధుల సమీకరణ, ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. బతుకమ్మ వేడుకలు గ్రామాలు, పట్టణాల్లో ప్రజల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. వేడుకలు జరిగే ప్రదేశాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, రవాణా, పార్కింగ్, భద్రత వంటి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.
బతుకమ్మ వేడుకలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను విస్తృతంగా సేకరించి, ప్రచారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. బతుకమ్మ పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రస్తుత సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం, నీటి లభ్యత, వ్యవసాయం, పర్యావరణంపై ప్రభావాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, నీటిని పొదుపుగా వినియోగించడం వంటి అంశాలు పాటల్లో ప్రతిబింబించేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణమైన సందేశాలతో పాటలు రూపొందించేలా ప్రజలను, మహిళా సంఘాలను, యువతను ప్రోత్సహించాలని తెలిపారు. బతుకమ్మ వేడుకలను సాంస్కృతిక కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించే వేదికగా కూడా వినియోగించుకోవాలని సూచించారు.

. . . పర్యాటక అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 56 పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను జిల్లాలకు బదిలీ చేసినట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ తెలిపారు. ఈ ప్రాజెక్టులను సంబంధిత స్థానిక ఇంజినీరింగ్ శాఖల సమన్వయంతో చేపట్టి, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలకు బదిలీ చేసిన పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల వివరాలను పరిశీలించి, వాటి పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. స్థానిక ఇంజినీరింగ్ శాఖలకు పనుల బాధ్యతలు అప్పగించి, పనుల అమలు, నాణ్యత, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పనులు పూర్తయిన వెంటనే సంబంధిత బిల్లులను పర్యాటక కార్పొరేషన్‌కు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్) సిద్ధం చేసేందుకు తగిన కార్యాచరణ రూపొందించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. అవసరమైన చోట కన్సల్టెన్సీ సహకారం కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి జిల్లాలో సంబంధిత ప్రాజెక్టుల డీపీఆర్ తయారీ బాధ్యతలను రెండు వారాల్లోగా ఇంజినీరింగ్ శాఖలకు లేదా తగిన సంస్థలకు అప్పగించాలని ఆదేశించారు. ప్రాజెక్టు పరిధి, భూమి లభ్యత, నిర్మాణ పనులు, అవసరమైన మౌలిక సదుపాయాలు, అంచనా వ్యయం, నిధుల సమీకరణ, అమలు గడువు వంటి అంశాలను డీపీఆర్‌లో స్పష్టంగా పొందుపరచాలని సూచించారు.
కొన్ని జిల్లాల్లో హరిత హోటళ్ల నిర్మాణ పనులు పాక్షికంగా పూర్తయిన నేపథ్యంలో, మిగిలిన పనులను పూర్తి చేసి వాటిని నిర్వహణలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పెట్టుబడిదారుల సహకారంతో నిర్మాణ పనులను పూర్తి చేసి, నిర్దిష్ట కాలం పాటు నిర్వహణ బాధ్యతలను వారికి అప్పగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఇటువంటి ప్రాజెక్టులకు ఆసక్తి చూపే ప్రైవేట్ పెట్టుబడిదారులు ఉంటే జిల్లా స్థాయిలో వారిని గుర్తించి ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు.
ప్రతి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి, సమగ్ర ప్రణాళికతో పాటు ఆకర్షణీయమైన ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, ప్రకృతి అందాలు, వారసత్వ ప్రదేశాలను గుర్తించి, వాటి అభివృద్ధికి అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు, అంచనా వ్యయం, అమలు విధానం, పర్యాటకుల సౌకర్యాలను ప్రణాళికలో పొందుపరచాలన్నారు.
పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, స్వచ్ఛంద సంస్థల సహకారం, ప్రైవేట్ పెట్టుబడులు వంటి అన్ని అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. ముఖ్యంగా స్వదేశ్ దర్శన్ పర్యాటక అభివృద్ధి కార్యక్రమం కింద జిల్లాలకు అనువైన ప్రాజెక్టులను గుర్తించి, నిధులు సమకూర్చుకునేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మరుగుదొడ్లు, పార్కింగ్, వసతి, సమాచార బోర్డులు, భద్రత వంటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్థానిక కళలు, హస్తకళలు, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు, స్థానిక ఆహార సంస్కృతిని పర్యాటకంతో అనుసంధానం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించాలన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.
పర్యాటక ప్రాంతాలకు వచ్చే సందర్శకులకు సురక్షిత వాతావరణం కల్పించడంతో పాటు, సంబంధిత శాఖల సమన్వయంతో పర్యాటక సౌకర్యాలను మెరుగుపరచాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా రెవెన్యూ అధికారి గీత, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి పవన్ కుమార్ పాల్గొన్నారు.

# భూముల రీసర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ రాజాగౌడ్**



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : భూముల రీసర్వే నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహిస్తూ.. రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రాజాగౌడ్ అధికారులను ఆదేశించారు. రీ సర్వే ప్రక్రియను పురస్కరించుకుని మెండోరా మండలం వెల్గటూర్ లో మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రీ సర్వే జరిపిస్తోందని అన్నారు. రీ సర్వేతో భూముల సరిహద్దు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అయితే సర్వే చేసే ముందు సంబంధిత రైతులకు తప్పనిసరిగా సమాచారం ఇచ్చి వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సాంకేతిక పరికరాలతో సర్వే చేస్తున్నందున హద్దుల వివరాల నమోదులో పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సభలో స్థానిక అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# మెగా ఉచిత వైద్య శిబిరం



ఆర్మూర్, బతుకమ్మ : ఆర్మూర్ మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ వారు సంయుక్తంగా మంగళవారం ఆర్మూర్ న్యాయస్థాన సముదాయంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మెడికవర్ హాస్పిటల్స్‌కు చెందిన వైద్యులు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మాలు ఆనంద్, నందకిషోర్ , కార్డియాలజిస్ట్ డాక్టర్ జగదీష్ చంద్రబోస్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మణిదీప్ రెడ్డి, గైనకాలజిస్ట్ డాక్టర్ శరణ్య పాల్గొని వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య సలహాలు అందించారు. శిబిరంలో భాగంగా రక్తపోటు (బీపీ), ఈసీజీ, 2డి ఎకో తదితర వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగిన వైద్య సూచనలు చేశారు. గుండె సంబంధిత సమస్యలు,ఎముకలు, కీళ్ల సమస్యలు, మహిళల ఆరోగ్య సమస్యలపై వైద్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్ పర్సన్, సీనియర్ సివిల్ జడ్జి చైర్ పర్సన్ శ్రీదేవి మాట్లాడుతూ ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని,అనారోగ్య లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. న్యాయస్థాన సిబ్బందికి ఆరోగ్య సేవలను అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం ఉపయోగకరంగా నిలిచిందన్నారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకొని వైద్య సలహాలు తీసుకున్నారు.

# అసంపూర్తి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలి



ఎంఈఓ లతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : కస్తూర్బా గాంధీ విద్యాలయాలతో పాటు జిల్లాలోని ఇతర ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చేందుకు వీలుగా చేపట్టిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. పలు చోట్ల సివిల్ వర్క్స్ మందకొడిగా సాగుతుండటం పట్ల ఇంజనీరింగ్ విభాగం అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్లతో,ఎంఈఓ లతో కలెక్టర్ సమీక్ష జరిపారు. కేజీబీవి పాఠశాలల్లో నూతన భవన నిర్మాణాలు, అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, డ్రైనేజీల నిర్మాణ ప్రగతిని సమీక్షిస్తూ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు మంజూరీలు లభించని పక్షంలో వీబీ జీరాంజీ కింద ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఎం.ఎస్.ఓ లు,ఎం.ఈ.ఓ.లు ప్రతీ నెల కనీసం రెండు పర్యాయాలు కేజీబీవీలను ఆకస్మికంగా సందర్శిస్తూ నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. బాలికలకు పరిశుభ్రమైన నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యా సంస్థల పరిసరాలు??ఆవరణ పరిశుభ్రంగా ఉండాలన్నారు. ముఖ గుర్తింపు విధానం (ఎఫ్.ఆర్.ఎస్) నూటికి నూరు శాతం అమలు చేయాలని, లేనిపక్షంలో జీతాలు నిలిపివేస్తామని హెచ్చరించారు. అస్తవ్యస్త పరిస్థితుల కారణంగా ఏదైనా విద్యా సంస్థలో అతిసారం, డెంగీ, మలేరియా వంటి కేసులు నమోదు అయితే సంబంధిత మండల విద్యా శాఖ అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. ఆయా బడులలో మౌలిక సదుపాయాల పనులతో పాటు,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళు ,,?తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణాల ప్రగతిని,నాణ్యతను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఉండాలని మండల ప్రత్యేక అధికారులకు,ఎం ఈ ఓ లకు సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఇంచార్జి జిల్లా విద్యా శాఖ అధికారి సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపం వద్ద

# స్టీల్ ప్లేట్స్ స్టీల్ గ్లాసుల వితరణ

మాక్లూర్, బతుకమ్మ : దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిక్లి గ్రామంలో దుర్గాదేవి మండపం వద్ద అమ్మవారికి అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. మూడవరోజు మంగళవారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా చిక్లి స్వగ్రామస్తుడైన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రముఖ అడ్వకేట్ అజార్ కిసాన్ రావు 350 స్టీల్ ప్లేట్లను వితరణ చేశారు అలాగే గరిపెల్లి శ్రీనివాస్ 250 స్టీల్ గ్లాసులను తన వంతు సహాయంగా దుర్గాదేవి మండప నిర్వాహకులకు అందజేశారు. విగ్రహ దాతలైన అదిగం నారాయణ సుభాషిని వారి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అజార్ నాగేశ్వరరావు,సర్పంచ్ భూమన్న,ఉప సర్పంచ్ సతీష్, సుద్ద రమేష్, లడ్డు,దీమెరి సాయిలు, రాజు, శ్రీధర్, మాజీ సర్పంచ్ రవి, దుర్గామాత మాలధారణ స్వాములు, దుర్గామాత కమిటీ నిర్వాహకులు, సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## క్యాన్సర్‌తో బాధపడుతున్న మహిళలకు సహాయం అందచేసి ఆదుకోండి

నగర మేయర్ ఉమారాణి



నిజామాబాద్ సిటి, బతుకమ్మ: నిజామాబాద్ నగరంలోని 44 వడివిజన్ పోచమ్మ గల్లి లో నివసిస్తున్న సునీత అనే మహిళ క్యాన్సర్ వ్యాధితో తీవ్రంగాబాధపడుతున్నారు. ఆమె చికిత్సకు అవసరమైన ఆర్థిక స్తోమత లేకపోవడంతో కుటుంబం తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు రాజేంద్రప్రసాద్ నగర మేయర్ ఉమారాణి దృష్టికి తీసుకురావడంజరిగింది. నిజామాబాద్ మేయర్ వెంటనేమంగళవారం సునీత నివాసానికి వెళ్లారు. ఆమె ఇంట్లో పరిస్థితి, ఆరోగ్య స్థితి, కుటుంబ పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. క్యాన్సర్వ్యాధితో అలసిపోయిన ఆ మహిళను చూసి మేయర్ చలించిపోయారు. వెంటనే ఆమెకు ఆర్థిక సహాయంఅందించారు. అలాగే, చికిత్స కొనసాగించేందుకు తమ వంతు సహకారంకొ నసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ ఉమారాణి మాట్లాడుతూ, "ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి సహాయం చేయడం మా ప్రధాన బాధ్యత. సునీత ఆరోగ్యంకోసం అవసరమైన సహాయం అందిస్తాం. ఇంకా ఎవరైనా దాతలు, సేవా సంస్థలు ఉంటే ముందుకు వచ్చి ఆమె చికిత్సకు సహకరించాలని కోరుతున్నాను" అని తెలియజేశారు.స్థానిక కాంగ్రెస్ నాయకులు రాజేంద్రప్రసాద్ కూడా మాట్లాడుతూ, "మేయర్ ఉమరాణి రమేష్ వెంటనే స్పందించి సునీత కి సాయం అందించినందుకు కృతజ్ఞతలుతెలియజేస్తున్నాను" అని అన్నారు.

## బతుకమ్మ సంబరాలు



ఇందూర్, బతుకమ్మ : వినాయక నగర్ లో గణేశుల బావి వద్ద గల హనుమాన్ విగ్రహం వాడలో సంస్కార భారతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఇందూరు ప్రధాన కార్యదర్శి మాధురి మాట్లాడుతూ కష్టసుఖాలను మనిషి మర్చిపోవడానికి ఆటపాటలు మంచి సాహిత్యం తో కూడిన కథలను కష్టాలను చెప్పుకుంటూ వారు పొద్దున్నుంచి సాయంత్రం వరకు చేసిన కష్టాన్ని మర్చిపోవడానికి ఈ బతుకమ్మ పాటలు తోడ్పడతాయని అన్నారు. మంచి బతుకమ్మ తయారు చేసిన వారికి మంచి పాటలు పాడి ఆడేవారిలో ఉత్సాహాన్ని నింపిన వారికి సంస్కార భారతి ద్వారా ఉత్తమ బతుకమ్మ, ఉత్తమ నాయకులు గా బహుమతులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాతృ శక్తి కన్వీనర్ వరలక్ష్మి కోశాధికారి రాధాకృష్ణ, మధుచారి, సాయ రెడ్డి, కే.వీ.రమణాచారి, శ్రీకాంత్, జాగృతి, దామోదర్ రెడ్డి, శ్రీలత పాల్గొన్నారు.

## పేయింట్ టిన్ పేలి మహిళ దుర్మరణం

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలో పేయింట్ కంటేనర్ ను తెరిచేందుకు యత్నించిన ఓ మహిళ అది పేలడంతో దుర్మరణం చెందింది. ఈ సంఘటన మంగళవారం ఉదయం జరిగింది. నగరంలోని 1వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల మిర్చికంపౌండ్ లో చెత్త సేకరించే మహిళ అక్కడ దొరికిన పేయింట్ డబ్బాను తెరిచేందుకు ప్రయత్నించడంతో అది భారీ శబ్దంతో పేలిపోయింది. ఈ ఘటనలో మహిళ శరీర భాగాలు తునకాలు తునకాలుగా చిద్రమయ్యాయి. ఘటన జరిగినప్పుడు సంభవించినప్పుడు పేలుడు శబ్దానికి చుట్టు ప్రక్కల ఉన్న ఇళ్ళ అద్దాలు ధ్వంసమయ్యాయి. స్థానికులు ఇంట్లో నుంచి బయటకు పరుగులు తీశారు. నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ యాదవ్, 1వ టౌన్ ఎస్ హెచ్ వో శ్రీనివాస్ తమ సిబ్బందితో కలిసి మిర్చికంపౌండ్ లో జరిగిన పేలుడు ఘటన స్థలాన్ని పరిశీలించారు. పేలుడుతో మహిళ శరీర భాగాల ఆనవాళ్ళను గుర్తించలేకుండా ఉండడంతో పోలీసులు విచారణ జరుపుతున్నారు. గతంలో నిజామాబాద్ నగరంలోని పెద్దబజార్ చౌరస్తాలోని వైన్స్ వద్ద టిన్ పేలి వ్యక్తి చనిపోయాడు. మరో వ్యక్తి కూడా డంపింగ్ యార్డులో పేయింట్ డబ్బా తెరుస్తూ చనిపోయిన ఘటనలు జిల్లా కేంద్రంలో జరిగాయి.



# జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలి

తెలంగాణ స్టేట్ డెమోక్రటిక్ ఫోరం కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి




నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలో తెలంగాణ స్టేట్ డెమోక్రటిక్ ఫోరం (టీసీడీఎఫ్) ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ .వినాయక రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సర్ పేరుతో 14 కోట్ల పైగా ఓటర్లను తొలగించారనీ, దేశంలో రాజ్యాంగబద్ధమైన వ్యవస్థల పనితీరు మన ప్రజాస్వామ్య వ్యవస్థ ఎదుర్కొంటున్న సంక్షోభ తీవ్రతను ఇది తెలియజేస్తుందన్నారు. ప్రజాస్వామ్యం ఎన్నికలతో మాత్రమే కాదు ఎన్నికల విశ్వనీయతతో కూడుకున్నదని, దానిని నేడు బిజెపి జేబు సంస్థగా మార్చుకుందన్నారు. నేడు ఎలక్షన్ కమిషన్ బీజేపీ కి అనుకూలంగా షెడ్యూల్స్ ను అనుకూలమైన ఓటర్ల జాబితా తయారు చేసే సంస్థగా వ్యవహరిస్తుందని, జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని,సర్ ప్రక్రియ ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును నేడు కేంద్ర ప్రభుత్వం తొలగింపు చర్యలు భాగంగా వివిధ రాష్ట్రాల్లో దాదాపు 14 కోట్ల ఓటర్లను తొలగించారని,జ్ఞానేష్ కుమార్ పూర్తిగా బీజేపీ ఏజెంట్ మారి దేశంలో ఉన్న మైనార్టీ ముస్లిం క్రిస్టియన్ ఆదివాసుల ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రో. విద్యాసాగర్,నూడ చైర్మన్ కేశ వేణు,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హందాన్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, టిపిటిఎఫ్ నాయకులు వేణుగోపాల్, కొండల్ రెడ్డి,వివిధ ప్రజా సంఘాల నాయకులు తారచంద్, వాసు, రామ్మోహన్ రావు, రవీంద్రనాథ్ సూరి, వరదయ్య, గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్, వనమాల సత్యం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్నూర్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

మద్నూర్, బతుకమ్మ :జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని మద్నూర్ మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ (సమీకృత పాఠశాల) భవన నిర్మాణ పనులను బిఆర్ఎస్ పార్టీ జుక్కల్ నియోజకవర్గ నాయకులు, మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే గారు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల నాయకులతో కలిసి నిర్మాణ స్థలానికి వెళ్లిన ఆయన, జరుగుతున్న పనుల పురోగతిని నిశితంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హన్మంత్ షిండే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించేందుకు ఈ సమీకృత పాఠశాల నిర్మాణం ఎంతో దోహదపడుతుందని, అందుకే పనుల్లో ఎలాంటి అలసత్వం వహించకుండా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం 'ఎల్ నినో' (జుశ్రీ చీఆశీ) ప్రభావం వల్ల ఆశించిన స్థాయిలో వర్షాలు లేవని, వాతావరణం చాలా పొడిగా ఉందని ఆయన గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో భవన నిర్మాణంలో అత్యంత కీలకమైన 'క్యూరింగ్' (జబతీఱఅస్త్ర) ప్రక్రియను నిరంతరం, నిశితంగా నిర్వహించాలని సూచించారు. సరైన సమయానికి క్యూరింగ్ ఉంటేనే కాంక్రీట్ నిర్మాణాలు పటిష్టంగా ఉంటాయని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులను వేగవంతం చేసి, సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు.ఈ



కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మద్నూర్ మండల బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

## నల్లవెల్లిలో రైల్వే డబుల్ లైన్ కోసం భూసేకరణ..

ఇందల్వాయి,బతుకమ్మ: ఇందల్వాయి మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో రైల్వే డబుల్ లైన్ నిర్మాణానికి సంబంధించి రైల్వే అధికారులు, సిబ్బంది భూసేకరణ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన స్థలాల వివరాలు, భూముల గుర్తింపు తదితర అంశాలపై అధికారులు పరిశీలన నిర్వహించినట్లు తెలిసింది. డబుల్ లైన్‌తో రైల్వే రవాణాకు మెరుగైన సౌకర్యాలురైల్వే డబుల్ లైన్ నిర్మాణం పూర్తయితే రైళ్ల రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు రైళ్ల రద్దీ తగ్గేందుకు, రైల్వే రవాణా సామర్థ్యం పెరిగేందుకు అవకాశం ఉంటుందా న్నారు. ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని వివరించారు.భూములు కోల్పోయే

### రైతుల్లో ఆసక్తి

భూసేకరణ ప్రక్రియ నేపథ్యంలో సంబంధిత భూముల యజమానులకు తమ భూముల వివరాలు, సేకరణ పరిధి, పరిహారం వంటి అంశాలపై స్పష్టత అవసరమవుతోంది. భూసేకరణకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు వెల్లడించాలని స్థానికులు ఆశిస్తున్నారు.



## అక్టోబర్ 21 నుంచి పోలీస్ ఫ్లాగ్ డే

కామారెడ్డి, బతుకమ్మ : పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21 నుంచి 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. అక్టోబర్ 21న అమరవీరులకు ఘన నివాళులు, విద్యా ర్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు, యువతకు లఘు చిత్రాలు, ఛాయా చిత్రాల పోటీలు, రక్తదాన శిబిరాలుఅవగాహన ర్యాలీలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ కామారెడ్డి జిల్లాలో అక్టోబర్ 21 నుంచి 31 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. విద్యార్థులు, యువతలో పోలీసుల సేవలు, బాధ్యతలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రజా భాగస్వామ్యంతో శాంతిభద్రతల పరిరక్షణ, సైబర్ నేరాల నివారణ, రహదారి భద్రత వంటి అంశాలపై కార్య క్రమాలు నిర్వహించాలన్నారు. లఘు చిత్రాలు, ఛాయాచిత్రాల పోటీల్లో పాలొ నదలచిన వారు అక్టోబర్ 24లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఐటీ కోర్ విభాగంలో సమర్పించాలన్నారు. వివరాలకు 9963308978, 8712526 113 లకు సంప్రదించాలన్నారు.అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజల భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ పిలుపు నిచ్చారు.

## గ్రామ ప్రజల దాడిలో బిజేపి మాజీ ఎమ్మెల్యే మృతి

వెబ్ డెస్క్, బతుకమ్మ: బీజేపీ పాలిత రాష్ట్రమైన రాజస్థాన్ లో దారుణం జరిగింది. ప్రజల్లో ఉన్న తీవ్ర నిరసన, వ్యతిరేక వైఖరిని పక్కన పెట్టినందుకు మాజీప్రజా ప్రతినిధి ప్రాణాలు పోగొట్టుకున్నాడు. అక్రమ మైనింగ్ కు అండగా ఉండటం కాకుండా మూతపడినస్టోన్ క్రషర్ ను ప్రారంభించడానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే వైఖరిపై రాజస్థాన్ రాష్ట్రంలోని భౌండా గ్రామస్థులు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. అసమయంలో ప్రజల్లో ఆగ్రహావేశాలు పెల్లుబికిబిజేపి మాజీ ఎమ్మెల్యే అత్తార్ సింగ్ (68) పై ప్రజలు మూకుమ్మడిగా దాడి చేశారు. తీవ్రంగాగాయపడిన మాజీ ఎమ్మెల్యే ను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయినట్లువైద్యులు నిర్ధారించారు.

## కామారెడ్డి బీజేవైఎం జనరల్ సెక్రటరీగా బుడాల గంగరాజు

బిచ్కుంద, బతుకమ్మ : భారతీయ జనతా పార్టీలో యువ నాయకులకు పెద్దపీట వేస్తూ?కామారెడ్డి జిల్లా భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) జనరల్ సెక్రటరీగా బిచ్కుంద మండలం పుల్కల్ గ్రామానికి చెందిన యువ నాయకుడు బుడాల గంగరాజు నియమితులయ్యారు. జిల్లా నాయకత్వం ఆయన పేరును ప్రకటించడంతో పుల్కల్ గ్రామంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా బీజేపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. బాధ్యతలు స్వీకరించిన అనంతరం గంగరాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాపై నమ్మకం ఉంచి జిల్లా బీజేవైఎం?జనరల్ సెక్రటరీ లాంటి కీలక బాధ్యతను అప్పగించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నన్ను ఈ స్థాయిలో గుర్తించి అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, జుక్కల్ నియోజకవర్గ ఇంచార్జ్ అరుణతార, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణు కు ప్రత్యేక కృతజ్ఞతలు. తెలిపారు. సీనియర్ నాయకుల సూచనల మేరకు యువ కార్యకర్తలందరినీ కలుపుకొని పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తానని, కేంద్ర ప్రభుత్వ పథకాలను, పార్టీ సిద్ధాంతాలను యువతలోకి తీసుకెళ్లడమే నా ప్రధాన లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశారు.ఈ నియామకం పట్ల పుల్కల్ గ్రామస్తులు, బిచ్కుంద మండల బీజేపీ నాయకులు, యువ మోర్చా కార్యకర్తలు ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శు



భాకాంక్షలు తెలియజేసిన ఆత్మీయులకు కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బతుకమ్మ సంబరాల మహోత్సవం





## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

### జనసంద్రంగా మారిన జుక్కల్

జుక్కల్, బతుకమ్మ : తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దు నియోజకవర్గ కేంద్రమైన జుక్కల్ లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. జుక్కల్ శాసనస భ్యులు తోట లక్ష్మీకాంత్ రావు ఆధ్వర్యంలో మంగళవారం జుక్కల్ మండల కేంద్రంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించారు. జుక్కల్ నియోజకవర్గంలో తొలిసారి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు వారం రోజులుగా ప్రచారం నిర్వహించారు. దానితో జుక్కల్ నియోజకవర్గంలో ప్రతి మండలం నుంచి తరలివచ్చారు. జుక్కల్ ఎమ్మెల్యే సతీమణి తోట అర్చన బతుకమ్మ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలు, నృత్యాలతో మార్మోగిన జుక్కల్ పార్టీలకు అతీతంగా తెలంగాణ సంస్కృతికి పట్టాభిషేకం ఎల్ కె ఆర్ ఆధ్వర్యంలో అంబరాన్నంటిన బతుకమ్మ వేడుకలు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా బతుకమ్మ మహోత్సవం నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన బతుకమ్మ పండుగ జుక్కల్ నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా జరిగింది. జుక్కల్ మండల కేంద్రంలోని గుండూరు రోడ్డులో మంగళవారం నిర్వహించిన ఎల్ కెఆర్?బతుకమ్మ సంబరాలు 2026 మహిళల సందడి, బతుకమ్మ పాటలు, సంప్రదాయ నృత్యాలు,ఉత్సాహభరిత వాతావరణం మధ్య ఘన విజయాన్ని సాధించాయి.తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా జుక్కల్ మండల కేంద్రం పండుగ శోభను సంతరించుకుంది. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు, బతుకమ్మ పాటలకు అనుగుణంగా సాగిన నృత్యాలతో వేడుకల ప్రాంగణం కళకళలాడింది. మహిళలు బతుకమ్మల చుట్టూ వలయాకారంగా చేరి పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ,ఆనందోత్సాహాలతో నృత్యాలు చేయడంతో ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది. మహిళల భారీ భాగస్వామ్యంతో జుక్కల్ బతుకమ్మ సంబరాలు ప్రజల ఐక్యతకు, తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచాయి. జుక్కల్ నియోజకవర్గ ఆడపడుచులతో ఆత్మీయంగా మమేకమైన ఎమ్మెల్యే సతీమణి మహిళలతో కలిసి స్వయంగా బతుకమ్మను పేర్చి,బతుకమ్మ పాటలు పాడుతూ, వారితో కలిసి సంప్రదాయ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో బతుకమ్మ మహోత్సవానికి ప్రాధాన్యం ఇచ్చామన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి,తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయ పండుగను ఘనంగా నిర్వహించడం విశేషంగా నిలిచిందన్నారు. బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదని, తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అనే సందేశాన్ని ఈ వేడుకలు చాటిచెప్పాయన్నారు.





## గాండ్లపేట్ వద్ద గ్రానైట్ లారీ బోల్తా



మోర్తాడ్ బతుకమ్మ మోర్తాడ్ మండలం గాలిపెట్ గ్రామంలోని మూలమలుపు వద్ద అర్ధరాత్రి గ్రానైట్ లారీ బోల్తా పడింది. కరీంనగర్ నుంచి ఢిల్లీకి గ్రానైట్ రాయిని తరలిస్తున్న లారీ మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. లారీలో ఉన్నవారికి ప్రమాదం తప్పిందనీ విశ్వాసనీయ సమాచారం.

## బతుకమ్మ సంబరాలు, కిశోర బాలికల ఆటపాటలు

### ఐబీ డిపిఎం నీలిమ,కిశోర బాలికలు సంఘాల్లో చేరాలి

ఏర్గట్ల,బతుకమ్మ; 14 నుంచి 18 సంవత్సరాల లోపు వయసున్న బాలికలందరూ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కిశోర బాలిక సంఘాల్లో తప్పనిసరిగా చేరాలని ఐకెపి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నీలిమ పేర్కొన్నారు. మంగళవారం ఏర్గట్ల మండలం తడపాకల్ గ్రామంలో నిర్వహించడం జరిగింది.కిశోర బాలికల ఆటపాటలు బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కిశోర బాలికల సంక్షేమం కోసం వారి రక్షణ ఆరోగ్య సూచనలు కెరీర్ డెవలప్మెంట్ వంటి ముఖ్యమైన సూచనలు ఇవ్వాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కిశోర బాలికలతో ప్రత్యేక సంఘాలను గత వేసవిలో ఏర్పాటు చేయడం ప్రారంభించిందని అన్నారు. ప్రస్తుతం పిల్లలకు దసరా సెలవులు ఉండడంతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే ఈరోజు “ఆట పాటలు మరియు బతుకమ్మ”అనే కార్యక్రమాన్ని కిశోర బాలికల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి బతకమ్మ పండగ యొక్క విశిష్టతను వారికి తెలియజేయడం జరిగిందన్నా రు.గుణకపువ్వు తంగేడు పువ్వు వంటి పువ్వులు గ్రామానికి వెలుపల ఉంటాయని వీటిని సహజంగా ఏ పూజలకు వినియోగించరని కానీ బతుకమ్మ పండగకు వీటిని వినియోగించడంలో ప్రత్యేకత గుర్తించాలని కోరారు. సమాజంలో అన్ని స్థాయిల వారు కలిసి ఉండాలని ఐక్యతతో ఉండాలని అందరూ సమానం అనే సందేశం ఇయ్యడమే బతకమ్మ పండగ యొక్క ప్రత్యేకత అని అన్నారు. అనంతరం కిశోర బాలికలకు వాలీబాల్ కుర్చీ పరుగులలో ప్రత్యేకంగా పోటీలు నిర్వహించారు. తర్వాత కిషోర్ బాలికలు ఉత్సాహంగా బతకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జింక స్వప్న అనిల్ కుమార్,ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్ సిసి రవికుమార్ వీఓఏలు గ్రామ సమాఖ్య పాలకవర్గ సభ్యులు మహిళలు కిశోర బాలికలు పాల్గొన్నారు.





## బతుకమ్మ పువ్వులలో ఔషధ గుణాలు

వేల్పూర్ బతుకమ్మ:ప్రకృతిలో లభించే బంతి, తంగేడు, గునుగు, జిల్లేడు తదితర పూలతో బతుకమ్మలను పేర్చి చెరువులో నిమజ్జనం చేయడం వల్ల మనుషులకు ఎన్నో లాభాలు ఉన్నాయని వేల్పూర్ ఏపిఎం మాణిక్యం అన్నారు. బంతి పువ్వులతో కీటకాల కాటు నుంచి ఉపశమనం లభిస్తుందని, తంగేడులో ఉన్న యాంటీ బ్యాక్టీరియా గుణాలు రక్తాన్ని శుద్ధి చేసి, చర్మ వ్యాధులు రాకుండా పని చేస్తుందని గుర్తు చేశారు.గునుగు పువ్వు శరీరంలో వేడిని తగ్గించి, విష ప్రభావాన్ని హరిస్తుందని తెలియజేశారు. జిల్లేడు పువ్వుల్లో గుండెకు ఆరోగ్యాని, జీర్ణ



క్రియను మెరుగు పరుస్తుంది. బతుకమ్మపై వెలిగించే దీపం నుండి వచ్చే పొగ



దోమలు, క్రిమి కీటకాలు లేకుండా చేస్తుందని గుర్తు చేశారు. మహిళా సమాఖ్య సీ సీ మార్వాడి రాధా ఆధ్వర్యంలో మంగళవారం కిశోర బాలికల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివో ఏలు కవిత, మనోరంజని, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలో కాంగ్రెస్ నిరసన

### రాహుల్ గాంధీ నేతృత్వంలోని నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్

వెబ్ డెస్క్, బతుకమ్మ; ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఓట్ చోరీకి వ్యతిరేకంగా, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు గౌరవం, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ నిరసన కార్యక్రమానికి ఆయన సంఘీభావం తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరుకు తన ఓటు హక్కుపై పూర్తి విశ్వాసం ఉండేలా ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు, ప్రజల ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.



## రైల్వే ట్రాక్ పై వ్యక్తి ఆత్మహత్యాయత్నం



ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందల్వాయి రైల్వే గేట్ సమీపంలోని బ్రిడ్జి ప్రాంతంలో ఓ వ్యక్తి పట్టాలపై పడుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడగా లోకో పైలెట్ చకాచక్యంగా వ్యవహరించడంతో తృటిలో ప్రాణాలు దక్కించుకున్నారు. ఈ మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుని 108 అంబులెన్స్ లో నిజామాబాద్ జిల్లా కేంద్ర రాష్ట్రపతి తరలించారు. కుటుంబ కహోలతో క్షతగాత్రుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు క్షతాగాత్రుని ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రుడు చల్లగరిగే గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.

### ఆర్టీసీ బస్టాండ్‌ను సందర్శించి

## పరిశీలించిన రిజినల్ మేనేజర్



ఆర్మూర్, బతుకమ్మ : నిజామాబాద్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కృష్ణమూర్తి బుధవారం ఆర్మూర్, పెర్కిట్, మోర్తాడ్,కమ్మర్పల్లి, పలు మండల కేంద్రాలలో గల ఆయా బస్టాండ్లను మంగళవారం సందర్శించి పరిశీలించారు. బస్టాండ్లలో గల సమస్యలను, షట్టర్ రూమ్లను, మరుగుదొడ్లు, మూత్రశాలలు, బస్టాండ్లలో శుభ్రత పై పరిశీలించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ బస్టాండ్ ప్రాంతాల స్థలాల సరిహద్దుల ప్రాంతాలను కబ్జాలకు ఎవరు పాల్పడకుండా స్థానిక ప్రజాప్రతినిధులు పర్యవేక్షించాలని, ఎలా ఎవరైనా కబ్జాలకు పాల్పడితే వెంటనే సమాచారం అందించాలని ఆయన కోరారు. బస్టాండ్లలో ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని రెట్టింపు బస్సులు కొనసాగిస్తున్నమన్నారు. బస్టాండ్లలో ప్రయాణికులు తమ తిను బండారాలను స్థానిక బస్టాండ్లలో ఏర్పాటుచేసిన చెత్త డబ్బాలలో వేయాలన్నారు. ప్రయాణికులు బస్టాండ్లను తమ ఇంటి మాదిరిగానే పరిశుభ్రత పాటించాలన్నారు. ఆర్ఎం వెంట ఆర్మూర్ డిపో మేనేజర్ పద్మారెడ్డి ఉన్నారు.

## దుర్గ మాత మండపం నిర్మానికి విరాళం అందజేత



నందిపేట్ బతుకమ్మ.శ్రీ శక్తి రూపిని దుర్గామాత మండప ప్రసాద వంటశాల నిర్మాణానికి నందిపేట్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు మచ్చర్ల సాగర్ వారి తల్లిదండ్రులు మచ్చర్ల సుశీల చిన్న సాయన్న సోదరుడు మచ్చర్ల సందీప్ జ్ఞాపకార్థం 21 వేల రూపాయల అందించడం జరిగింది. నవరాత్రులు ఆ జగన్మాత కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని చెడు పైన మంచి సాధించిన విజయానికి సూచికగా ఉండే విజయదశమి సందర్భంగా ప్రజలందరికీ మచ్చర్ల సాగర్ గారు విజయదశమి దసరా పండగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ శక్తి రూపిని దుర్గామాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారి కుటుంబానికి అమ్మ దయతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని కమిటీ వారు ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

# గర్భంలోనే శిశువు మృతికి వైద్యురాలు, సిబ్బంది నిర్లక్ష్యం

### వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని బాధితుల ఫిర్యాదు

బిచ్కుంద, బతుకమ్మ :కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. గర్భిణికి సకాలంలో వైద్యం అందించకపోవడంతో కడుపులోనే శిశువు మృతి చెందాడని బాధిత కుటుంబం ఆరోపిస్తూ మంగళవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ కు బాయ్తు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. బిచ్కుంద మండల పుల్కల్ గ్రామానికి చెందిన నాగరాణి, భర్త హరీష్ కుటుంబీకుల కథనం ప్రకారం, అక్టోబర్ 9వ తేదీన నాగరాణికి పురిటి నొప్పులు రావడం, బిడ్డ కదలికలు లేకపోవడంతో బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్యులు పరీక్షించి బిడ్డకు హృదయ స్పందన ఉందని చెప్పి ఒక గ్లూకోస్ ను గర్భిణీకి ఎక్కించారు.ఆ తర్వాత గ్రంథస్తి (మాయ) సమస్యతో బిడ్డ కదలికలు




లేకపోయినా వైద్యులు పట్టించుకోలేదని, స్పందించలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి విషమించడంతో వారు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లగా, అక్కడ స్కానింగ్ చేసిన వైద్యులు అప్పటికే బిడ్డ మృతి చెందిందని నిర్ధారించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు...**

ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన బాన్సువాడ ఏరియా ఆసుపత్రి వైద్యురాలు శ్రీలత పై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, అదే రోజు అక్టోబర్ 9న విధుల్లో ఉన్న నర్సులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత కుటుంబం మంగళవారం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ కు లిఖితపూర్వక ఫిర్యాదు చేసింది. వాస్తవాలు తేలాలంటే అక్టోబర్ 9వ తేదీ మధ్యాహ్నం నాటి సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఫిర్యాదును ఆసుపత్రి ఇన్ వార్డ్ లో స్వీకరించారు. బాధితురాలి తండ్రి తరపున హరీష్ సంతకం చేశారు. ఈ ఫిర్యాదు కార్యక్రమంలో సుంకరి హరీష్ పటేల్ తో పాటు బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రటరీ గంగరాజు, పలువురు స్థానికులు పాల్గొన్నారు. ఇటీవల కాలంలో బాన్సువాడ ఏరియా ఆసుపత్రిపై వరుస ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

# దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న పోచారం భాస్కర్





రుద్రూర్, బతుకమ్మ : మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి బాన్సువాడ, కామారెడ్డి ప్రాంతాల్లోని దివ్యాంగుల (వికలాంగుల) జీవితాల్లో వెలుగులు నింపుతూ మానవతా దృక్పథంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రుద్రూర్ మండల కేంద్రంతో పాటు చుట్టు పక్క గ్రామాలల్లో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దివ్యాంగుల కోసం ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. 10 మంది దివ్యాంగుల వివరాలు

### దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాల అందజేత...

సేకరించామని, వీరి వివరాలను పోచారం భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వీరికి ఉచితంగా కృత్రిమ అవయవాలను అందజేయనున్నట్లు మాజీ సొసైటీ చైర్మన్ పత్తి రాము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో 'పోచారం భాస్కరన్న భరోసా' పేరిట ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. దివ్యాంగులకు అవసరమైన కృత్రిమ అవయవాలను అందజేస్తూ, వారు స్వయంగా నడిచేలా లేదా పనులు చేసుకునేలా చేయడంలో పోచారం భాస్కర్ రెడ్డి తోడ్పడుతున్నారని, స్వయంగా కృత్రిమ అవయవాల పనితీరును పరిశీలిస్తూ లబ్ధిదారులకు ధైర్యం కల్పిస్తున్నారని అన్నారు. దసరా తర్వాత దివ్యాంగుల కోసం ప్రత్యేక సేవలు, సహాయక పరికరాల పంపిణీకి ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపడమే పోచారం భాస్కర్ అన్న ప్రధాన సంకల్పమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, మాజీ జెడ్పిటిసి నారోజి గంగారం, నాయకులు తోట సంగయ్య, తోట్ల గంగారం, అక్కపల్లి నాగేందర్, వార్డు మెంబర్లు ఇమ్రాన్, దుర్కి రవి, ఈర్వ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### బరువు తగ్గాలంటే నీరే తాగాలా?

## డైట్ సాఫ్ట్ డ్రింక్స్‌తోనూ ఫలితం.. అధ్యయనంలో వెల్లడి..

వెబ్ డెస్క్, బతుకమ్మ; సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటిలో బరువు తగ్గించే ఆహార ప్రణాళికలు, ఛాలెంజ్‌లు విస్తృతంగా ప్రచారంలో ఉంటున్నాయి. బరువు తగ్గేందుకు చాలా పద్ధతులు కేలరీలను తగ్గించడం లేదా కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా ఉండడంపై దృష్టి పెడుతున్నాయి. అయితే, తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం ప్రకారం.. బరువు తగ్గించే క్రమబద్ధమైన కార్యక్రమంలో భాగంగా తీసుకుంటే, డైట్ సాఫ్ట్ డ్రింక్స్ కూడా నీటితో సమానమైన ఫలితాలను అందించే అవకాశం ఉంది. యూనివర్సిటీ ఆఫ్ లివర్‌పూల్ ప్రచురించిన ఈ అధ్యయనంలో, దీర్ఘకాలికంగా బరువు తగ్గేందుకు డైట్ సాఫ్ట్ డ్రింక్స్ దాదాపు నీటితో సమానమైన ఫలితాలను ఇచ్చినట్లు వెల్లడైంది. కేలరీలు లేని లేదా తక్కువ కేలరీలు కలిగిన స్వీటెనర్లతో తయారుచేసే పానీయాలపై ఇప్పటివరకు నిర్వహించిన పరిశోధనల్లో ఇది అత్యంత సుదీర్ఘమైన, సమగ్రమైన యాదృచ్ఛిక నియంత్రిత అధ్యయనంగా పేర్కొన్నారు.

**ఎన్ఎన్ఎస్ లేదా డైట్ పానీయాలు..**

నాన్ న్యూట్రిటివ్ స్వీటెనర్స్ (ఎన్ఎన్ఎస్) అనేవి



చక్కెరకు ప్రత్యామ్నాయంగా పానీయాలు, ఆహార పదార్థాల్లో ఉపయోగించే తక్కువ లేదా సున్నా కేలరీల తీపి పదార్థాలు. 104 వారాల పాటు నిర్వహించిన క్లినికల్ ట్రయల్‌లో, దీర్ఘకాలిక బరువు నిర్వహణ కోసం ఎన్ఎన్ఎస్ పానీయాలు లేదా డైట్ పానీయాలు నీటితో సమానమైన ఫలితాలను అందించినట్లు వెల్లడైంది. ముఖ్యంగా అసిసల్ఫేమ్ పొటాషియం (అసిసల్ఫేమ్-కె), ఆస్పర్టేమ్, సుక్రలోజ్ వంటి స్వీటెనర్లు కలిగిన పానీయాలను పరిశీలించారు. ఈ పరిశోధన బ్రిటిష్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ లో ప్రచురితమైంది. అధిక బరువు లేదా ఊబకాయ సమస్యలు ఎదుర్కొంటున్న 493 మంది పెద్దలు ఈ పరిశోధనలో పాల్గొన్నారు. వీరికి క్రమబద్ధమైన ప్రవర్తనా ఆధారిత బరువు నిర్వహణ కార్యక్రమాన్ని అమలు చేశారు. యాదృచ్ఛిక పద్ధతిలో పాల్గొన్నవారిని రెండు బృందాలుగా విభజించి, ఒక బృందానికి రోజూ నీరు, మరో బృందానికి మార్కెట్లో అందుబాటులో ఉన్న డైట్ పానీయాలను అందించారు. ఈ పానీయాల్లో ఉపయోగించిన స్వీటెనర్ల పరిమాణం యూరోపియన్ ఫుడ్ సేఫ్టీ అథారిటీ (ఈఎఫ్ఎస్ఏ) నిర్దేశించిన భద్రతా పరిమితులకు లోబడి ఉంది.